భువి దాటి రవి దాటి దివి దాటి విధి మీటి
భువనత్రయము నేలి భూరి కీర్తుల దేలి
తెలుగు తల్లీ శక్తి దేదీప్యమానమై
తెలుగు తెలుగని సృష్టి తెగ మోగిపోవాలి!

మా తామహులయిన కాశీభట్ల రాఘవయ్యగారు తమ స్వంత ఊరయినటువంటి చల్లపల్లి, మరియు చల్లపల్లి సంస్థానం గురించి సేకరించిన వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాను.

చల్లపల్లి సంస్థానము దివితాలూకాలోని ప్రాచీన సంస్థానము. తూర్పున బందరు, పడమరాన కృష్ణమ్మ , ఉత్తరాన గన్నవరం - గుడివాడ, దక్షిణాన కృష్ణమ్మ సరిహద్దులుగా వందల సంవత్సరాలుగా విరాజిల్లిన సంస్థానం ఇది. మా తాతగారి తాతగారి చిన్నప్పటి వివరాల ప్రకారం 66 గ్రామాలు, 32 పాలెములు, 20 అగ్రహారములు ఈ సంస్థానం జమీలో ఉండేవి అని తాతగారు వ్రాసుకున్నారు.

అమ్మమ్మగారు వాళ్ళు చల్లపల్లి ఊర్లోని కోటకెదురుగాగల అగ్రహారంలో ఉండేవాళ్ళు. మేము పిల్లలందరం ఎప్పుడూ ఆ కోట పరిసరాల్లోని శివాలయం దగ్గర, కోనేరు - గాడిబావి దగ్గర ఆడుకునేవాళ్ళము అనుకోండి..భలే సరదాగా ఉండేది. ఆ రోజులు మళ్ళీ వస్తే బాగుండు అని అనిపిస్తూ ఉంటుంది..ఈ జన్మకి ఆ ప్రాప్తం లేదు అనుకోండి..కానీ చిన్నప్పటి అనుభూతులు అనేవి ఎప్పటికీ మధురమయినవే కదా...

Vamsi M Maganti www.maganti.org contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అసలు మొదటగా మన ఆంధ్ర దేశంలోని జమీందారీలు , సంస్థానాలు స్థూలంగా ఈ క్రింది విధంగా ఉన్నాయి అని చరిత్ర చెపుతోంది

అమరచింత - ఆత్మకూరు

అమరావతి

ఆండ్ర

ఆనెగొంది

ఉండ్రాజవరం

ఉర్లాము - దేవాది

కపిలేశ్వరపురం - కేసనకుఱ్ఱు

కార్వేటినగరం

కాళహస్తి

కురుపాము

కోలంక - వీరవరం

గద్వాల

గూటాల

గొడేవారి సంస్థానములు

చల్లపల్లి

జటప్రోలు

తెట్టు

దోమకొండ

నరసారవుపేట

నూజివీడు

పాచిపెంట

పానుగల్లు

పాపన్నపేట

పాలకొండ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పాల్వంచ - భద్రాచలం

పిఠాపురం

పుంగనూరు

పెద్దాపురం

పోలవరం

బనగానపల్లి

బొబ్బిలి

బోరపెల్లి

మాడుగుల

ముక్త్యాల

ముత్యాలపాడు

మునగాల

మేరంగి

రాచూరు - రేపల్లె

లక్కవరము

వనపర్తి

వల్లూరు

విజయనగరం

వెంకటగిరి

సంగమవలస

సాలూరు

సురపురము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే ఇక చల్లపల్లి సంస్థానానికి వస్తేసంస్థాన పాలకులు కమ్మ వారు. యార్లగడ్డ ఇంటి పేరు.వారిది రేచెర్ల గోత్రం. ఈ సంస్థాన పాలకుల్లో యార్లగడ్డ గుర్వినీడు (1576 - 1596) , తిరుమలనీడు, గంగినీడు, కంచినీడు, నాగన్న మొదలగు పేర్లు వినపడుతూ ఉండేవి అని తాతగారు చెప్పేవారు.

వారిలో మొదటి అంకినీడు ( 1710 - 1723) ప్రాంతంలో ఈ సంస్థానానికి అధిపతిగా ఉండి ప్రజల్లో చాలా పేరు ప్రతిష్ఠ సంపాదించుకున్నారు అని వినికిడి . ఆయన తరువాత కోదండరామన్న బహద్దర్ గారు సంస్థానానికి 1746లో అధిపతిగా వచ్చి, చాలా ఆలయాలు, ఆరామాలు, తటాకాలు నిర్మించి కవి పోషణ, సాహిత్యపోషణ చేసారు అని వినికిడి.

వీరి తర్వాత వెంకటరామన్న బహద్దర్ గారు 1791లో అధికారానికి వచ్చి 1792లో పరమపదించగా, వీరి దత్తపుత్రులు శ్రీమంతురాజా ఇమ్మిడి అంకినీడు బహద్దరు గారు మైనరు అయినందున వారి తండ్రియగు నాగేశ్వరనాయుడు గారు 1792 - 1798 దాకా పరిపాలించారు.

మైనారిటీ తీరిన 1798 సంవత్సరమ్నుండి ఇమ్మిడి అంకినీడు గారు 1819 దాకా పరిపాలించారు. అయితే వీరికి సంతానం లేనందున సోదరుడి పుత్రుడు దుర్గాప్రసాదనాయుడు బహద్దరు గారిని దత్తత తీసుకుని వారికి మైనారిటీ తీరాక 1831లో అధికారము అప్పగించారు.

ఇమ్మిడి అంకినీడుగారి హయాంలోనే చల్లపల్లి కోటలో కాశీ రాజసౌధం తరహాలో రాచనగరు కట్టించారు.తర్వాత ముమ్మిడి అంకినీడు బహద్దరు గారు 1846 నుంచి 1875 దాక పాలించారు. ఈయన హయాంలోనే చల్లపల్లిలోని రాతికోట కట్టబడింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

1928లో అంకినీడుప్రసాదు బహద్దరు గారు మరణించగా జ్యేష్ఠపుత్రులయిన శివరామప్రసాదుబహద్దరు గారు 1929 పరిపాలనాపగ్గాలు చేపట్టారు. వీరికి ముగ్గురు కొడుకులు. శ్రీమంతు కుమారరాజ మల్లికార్జునప్రసాదు, అంకినీడు ప్రసాదు, పద్మనాభ ప్రసాదు.

ఇక సాహిత్యపోషణకి వస్తే ముక్తేపి పెరుమాళ్ళయ్య, కాసుల పురుషోత్తమ కవి మొదలయినవారు ముఖ్యులు. ప్రసిద్ధ వాగ్గేయకారుడు నారాయణ తీర్థులు (1580 - 1680) చల్లపల్లి ప్రభువుల ఆదరము పొందినాడు అని ఒక వినికిడి. కూచిపూడి నాట్యరీతికి గురువయిన సిద్ధేంద్రయోగి (1675) సైతం చల్లపల్లి ప్రభువులు నుండి ఈనాంలు పొందెను అని చెప్పుకుంటారు.

ఈ పెరుమాళ్ళయ్య కవిగారి గురించి ఒక కథ ప్రచారంలో ఉంది చల్లపల్లిలో. ఆయన శ్రీకాకుళ క్షేత్రములో వెలసిన ఆంజనేయస్వామిని ఉపాసించి నైజాం నవాబు తరపున యుద్ధానికి బయలుదేరిన నిజాం అలీ అనే వాడి గుఱ్ఱాల దండు మీద పిడుగులు కురిపించేటట్లు చేసి, వాడి ఆ గుఱ్ఱాల దండు భయపడి వెనకకు మరలేటట్లు చేసాడు అని వినికిడి. ఇది ఎంత మటుకు నిజమో తెలిదు కాని చల్లపల్లిలో ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటారు.

ఇక పురుషోత్తమ కవి విషయానికి వస్తే, ఆయన ఆంధ్రనాయక శతక రచయిత.ఈ శతకం చల్లపల్లి జమిందారీ లోని శ్రీకాకుళాంధ్రవిష్ణువు మీద చెప్పిన కృతి.

Keywords: zamindar, jamindar, Challapalli Kota, Perumallayya, Andhra Nayaka Satakam, Purushottama kavi, Samsthanam

Vamsi M Maganti www.maganti.org contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com